25052024-MAI-04_Layout 1 5/25/2024 3:47 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

తెలంగాణ అప్పుల గురించి కాంగ్రెస్ నాయకులు తెగ ఊదరగొట్టారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఈ అంశాన్నే ప్రధానంగా ఎత్తుకున్నారు. దానికితోడు కేసీఆర్ ఖజానా ఖాళీ చేశారని అబద్ధాలను వల్లించారు. అసత్య ప్రచారాలతోనే అందలమెక్కారు. కానీ, ఇప్పుడు వారన్నట్టుగా ఖజానా బోసిపోవడం లేదు. అంచనాలకు మించి ఆదాయం వస్తూనే ఉన్నది. వరుసగా మూడో ఏటా పన్ను వసూళ్ల లో వృద్ధి కనిపించింది. కాంగ్రెస్ సర్కార్ కొలువైన తర్వాత రూ.48 వేల కోట్ల వరకు పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ఈ మేరకు పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయి.

డి.పాపారావు

పెంచిన కేసీఆర్.. ముంచిన కాంగ్రెస్

ప్రభుత్వ ఖజానాకు, వ్యక్తుల ఖజానాకు చాలా తేడా ఉంటుంది. ఉదాహరణకు ఓ వ్యక్తి దగ్గర డబ్బులుంటే.. బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం లేదా బీరువాలో దాచిపెడతారు. కానీ, ప్రభుత్వ ఖజానా అలా కాదు. ప్రభుత్వ ఖజానాలో నిరంతరంగా డబ్బులు వస్తూ ఉంటాయి, ఖర్చవుతుంటాయి. రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక లావాదేవీ జరుగుతూనే ఉంటుంది. ఉదాహరణకు గుండుపిన్ను నుంచి మొదలుకొని కంప్యూటర్ పరికరాల వరకు ఎవరో ఒకరు, ఎక్కడో చోట ఏదో ఒక వస్తువు కొంటూనే ఉంటారు. తద్వారా నిరంతరంగా ఒక ప్రవాహం లాగా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తూనే ఉంటుంది.

ఇలా వచ్చే ఆదాయాన్ని అప్పటి కేసీఆర్ సర్కార్ వాడుకోవాలనుకుంటే గనుక డిసెంబర్ 3 వరకు మాత్రమే వాడుకోగలదు. డిసెంబర్ 3 తర్వాత కేసీఆర్ ఆ ఆదాయాన్ని వాడుకోలేరు కదా? డిసెంబర్ 3 తర్వాత వచ్చే ఆదాయమంతా నికరంగా ఈ ప్రభుత్వానికే చెందుతుంది. ఈ ఐదు నెలల కాలంలో రూ.48 వేల కోట్లు ఆదాయం సమకూరిందని కాంగ్రెస్ ప్రభుత్వమే చెప్తున్నది. కాబట్టి 'ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయారు' అని చెప్పే మాటలకు విలువ లేదు. అది ప్రజలను మభ్యపెట్టడానికే. బహుశా అప్పటివరకు ఉన్న ప్రతి పైసాను ఎన్నికలకు ముందు ప్రజలను ఆకర్షించేందుకు వివిధ పథకాల కోసం కేసీఆర్ వాడుకున్నారేమో. ఇది ప్రతి ఒక్కరూ చేసేదే. అంతేకానీ రాబోయే ఆదాయాన్ని కూడా కేసీఆర్ వాడుకోలేరు కదా?

కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరాక రాష్ట్ర ఆదాయం పెరిగిందే తప్ప తగ్గలేదు. అంతేకాకుండా రూ.59 వేల కోట్లు అప్పు చేయాలని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కాంగ్రెస్ పాలకులు పొందుపరిచారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం, కేసీఆర్‌ను విమర్శించడం కోసమే ప్రజల నెత్తిపై ఇంత అప్పుల భారం ఉందని చెప్పారు తప్పితే చిత్తశుద్ధి లేదని దీని ద్వారా అర్థమవుతున్నది. అప్పుల భూతాన్ని చూపించి తెలంగాణ ప్రజలను బెదిరించారని తెలుస్తున్నది. ఎన్నో విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు అప్పులు చేయకూడదు కదా?

ఇప్పటికే కాంగ్రెస్ పాలకులు రూ.18 వేల కోట్ల వరకు అప్పు చేశారు. రుణమాఫీ చేసేందుకు మరో రూ.40 వేల కోట్లు అప్పు చేయాలని ఇటీవల నిర్ణయం తీసుకున్నారు. దానికోసం వెతుకులాట కూడా మొదలైంది. అయితే ఈ హామీని ఎలా నెరవేర్చాలనే విషయంలో ఎలాంటి ప్రణాళికలు లేకుండానే ఎన్నికల్లో గెలవడం కోసం వాగ్దానం చేసేశారు. తీరా అధికారంలో వచ్చాక దాన్ని ఎలా అమలుచేయాలో తెలియక ఇప్పుడు లెక్కలు వేసుకుంటున్నారు. గుర్రం ముందు పచ్చగడ్డి వేసినట్టు.. రైతుల ముందు రుణమాఫీని ఎరగా వేశారు. ఇప్పుడు ఏం చేయాలో తెలియక అప్పుల కోసం తిరుగుతున్నారు. అందులో భాగంగానే బడ్జెట్‌లో పేర్కొన్న రూ.59 వేల కోట్లకు అదనంగా మరో రూ.40 వేల కోట్లు అప్పు చేయాలని చూస్తున్నారు. బడ్జెటేతర అప్పు, అదనం కాబట్టే రుణమాఫీ కోసం కార్పొరేషన్ పెడతామంటున్నారు. ఈ లెక్కన ఏడాదిలో మొత్తం అప్పు రూ.లక్ష కోట్లవుతున్నది.

కేసీఆర్ సర్కార్ అప్పులు చేసిన మాట వాస్తవమే. కానీ, దానిద్వారా తెలంగాణలో ఆస్తులను నిర్మించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించిన చెరువులు.. ఇవన్నీ ఆస్తులే కదా. తెలంగాణ కోసం ఆస్తులను నిర్మించేందుకు అప్పులను కేసీఆర్ వినియోగించారు. స్వరాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన వెంటనే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం తక్షణమే అవసరమని భావించి మొదట్లో ఎక్కువ అప్పులు చేశారు.

'తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేశారు. ఆయన హయాంలో తెలంగాణ తిరోగమించింది' అనేది వాస్తవం కాదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా ఈ మాట అనేందుకు ఎవరూ ధైర్యం చేయలేదు. ఎంతసేపూ 'అహంకారం, అప్రజాస్వామ్య పాలన, కేసీఆర్ ఎవరినీ కలవడం లేదు' అనే ప్రచారమే సాగింది తప్పితే తెలంగాణ తిరోగమించిందని ఎవరూ అనలేదు. పదేండ్ల కిందటి తెలంగాణకు, ఇప్పటి తెలంగాణకు స్పష్టంగా తేడా ఉన్నది. ఆ తేడా మన కండ్లముందే కనిపిస్తున్నది. అందుకే కేసీఆర్‌కు హైదరాబాద్ ప్రజలు పట్టం కట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్దగా తేడా ఏమీ లేదు. అధికార కాంగ్రెస్‌కు, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు 1.8 శాతం ఓటింగే తేడా ఉన్నది.

ఈ మధ్య కరెంట్ పోతుంటే కేసీఆర్ గుర్తుకువస్తున్నారు. చందానగర్‌లో 24 గంటల పాటు కరెంట్ పోయినప్పుడు అందరికీ కేసీఆరే గుర్తుకువచ్చారు. పంటలు వర్షానికి తడిసిపోతుండటంతో, సమయానికి ధాన్యం కొనకపోవడంతో, బోనస్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి ఇప్పుడు కేసీఆరే గుర్తుకువస్తున్నారు. కాబట్టి కేసీఆర్ పాలనలో ఏమీ జరగలేదని చెప్పేవారు కళ్లున్న కబోదులే. కేసీఆర్‌ను మించినవారు లేరు. అక్కడక్కడా చిన్నచిన్న తప్పులు జరిగి ఉండవచ్చు. కేసీఆర్‌ను మించిన వారు ఉంటే అటువైపు చూడవచ్చు. అంతేకానీ, సరైన ప్రత్యామ్నాయం లేకుండా కేసీఆర్‌ను వదులుకుంటే పెనం మీది నుంచి పొయ్యిలో పడిపోతాం అని నేను అప్పట్లోనే చెప్పాను. ప్రస్తుత కాంగ్రెస్ పాలన కేసీఆర్ పాలన కంటే బాగుందా? భిన్నంగా ఏమైనా ఉందా? అంటే అదేమీ లేదు కదా. అప్పటిలాగానే వీళ్లు అప్పులు చేస్తున్నారు. కాకపోతే పరిస్థితి దిగజారుతూ పోతున్నది కదా. పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డాం కదా?

తెలంగాణను కేసీఆర్ ఎంతగానో ప్రేమిస్తారు. కేసీఆర్‌కు తెలంగాణతో ఎంతో అనుబంధం ఉన్నది. అయనకు వేరే యావ, ఆలోచన లేదు. గద్దెనెక్కాక చిన్న చిన్న తప్పులు చేసి ఉండొచ్చు, కాదనను. దేశ మంతటా ఉన్నట్టే ఇక్కడా కొన్ని లోపాలు, అవినీతి ఉండొచ్చు. వాటిని ఖండించాల్సిందే. కేసీఆర్ చేసిన తప్పులను ఖండించే తీరుతో ఆయన చేసిన మంచినంతా విమర్శించడం సరికాదు కదా. కేసీఆర్ లోపాలను పక్కనపెట్టి కేసీఆర్ కంటే మెరుగైనవారు ఎవరున్నారు అనేది చూడాలి. అంతేకానీ అంత కంటే ఎక్కువ లోపాలున్నవారిని తెచ్చి గద్దె మీద కూర్చోబెడితే ప్రయోజనమేం ఉంటుంది?

రోడ్ల నిర్మాణం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, ఫార్మా విలేజ్‌లు, ఫ్యూచర్ సిటీ, మెట్రో రైలు విస్తరణ, ఫార్మా సిటీ, ఆర్ఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇవన్నీ ఆస్తులే కదా. ఇవన్నీ ఒక్కరోజులో పూర్తయ్యేవి కావు. ఇవన్నీ పూర్తయ్యేసరికి ఎంతలేదన్నా మరో ఐదేండ్లు పడుతుంది. ఈ ఐదేండ్లలో ఇవన్నీ పూర్తయితే తెలంగాణ రూపురేఖలే మారిపోతాయి. ఆ తర్వాత ఆదాయం ఎన్నో రెట్లు పెరుగుతుంది. ఇవన్నీ పూర్తయ్యేదాకా ఆగకుండా ఇప్పుడే అప్పులు చేయడం ఎందుకని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇవన్నీ పూర్తయ్యేదాకా ఆగితే ఆ ఫలాలు అనుభవించేది ఎవరు? ఇప్పుడు అప్పులు చేస్తే ఆ ఫలాలు అనుభవించేది ఎవరు? ఇప్పుడు అప్పులు చేస్తే ఆ అప్పులు తీర్చేది ఎవరు? ఇప్పుడు అప్పులు చేస్తే ఆ అప్పులకు వడ్డీలు కట్ట